


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 2 డిసెంబర్ 2024 4 పేజీలు




## ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘానికి

# ప్రభుత్వ గుర్తింపు తెచ్చే బాధ్యత నాదే

### - ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్

**సూర్య కామారెడ్డి**

రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ప్రభుత్వ గుర్తింపు తెచ్చే బాధ్యత నేనే తీసుకుంటానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఆదివారం కామారెడ్డి పట్టణంలో జరుగుతున్న ఎస్సీ ఎస్టీ విద్యా మహాసభల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెల్ఫేర్ వర్గాల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్,జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ సురేష్ షెట్కర్ ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘానికి రికగ్నైజేషన్ కోరకు ముఖ్యమంత్రితో మాట్లాడీ ప్రభుత్వ గుర్తింపుచేస్తాను అని హామీ ఇస్తు న్నాను.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడు లేనివిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల







అభ్యున్నతికి నన్ను అడ్వైజర్‌గా నియమించింది అన్నారు .అంబే ద్కర్, పూలే ఆశయాలను కొనసాగించడానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా ముందు వరుసలో ఉంటుంది అన్నారు.కాంగ్రెస్ పార్టీ నూత నంగా చేపట్టిన కుల గణన 90 శాతం రాష్ట్రంలో పూర్తయింది ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కుల గణన విషయంలో విజ యం సాధించింది రాబోయే ఎన్నికల్లో దానికి అనుగు ణంగానే రిజర్వేషన్లు ఉంటాయి ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి భవిష్యత్ తరాలకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 50 వేల ఉద్యోగాలు అందించాం డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యా యుల కొరత లేకుండా చేస్తాం అన్నారు..ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ శెట్కార్ ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ స్థానిక ఎస్సీ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఇద్దరు అరెస్ట్

- జులాయిగా తిరుగుతూ వేధింపులకు గురిచేసిన కొడుకు
- పథకం ప్రకారం కొడుకుని హత్య చేసిన తండ్రి
- కామారెడ్డి రూరల్ సీఐ రామన్




**సూర్య కామారెడ్డి,**

హత్య కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు కామారెడ్డి రూరల్ సీఐ రామన్ తెలి పారు. ఆదివారం సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో హత్య కేసు వివరాలను వెల్లడించారు. కామారెడ్డి గోసంగి కాలనీకి చెందిన రాజును ఉగ్రవాయి శివారులో హత్య చేసి నా సంఘటనలో దేవునిపల్లి పోలీ సులు విచారణ జరిపి 24 గంటల్లో హత్య కేసు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కి పంపారు. కోదండం రాజు జులై గా తిరుగుతూ తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేయడంతో రాజును ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని భావించిన అతని తండ్రి మరొకరితో సుపారి లక్ష రూపాయలకు ఒప్పందం కుదుర్చుకొని పథకం ప్రకారం శుక్రవారం రాత్రి ఫుల్లు మద్యం సేవించిన తర్వాత రాజును మోటార్ సైకిల్ పై ఉగ్రవాయి శివారులో (మిగతా 2లో)

# పోలీస్ కిష్టయ్య కుటుంబానికి అండగా ఉంటాం

### - ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**సూర్య కామారెడ్డి**

మలిదశ తెలంగాణ ఉద్యమ అమరవీరుడు పోలీసు కృషి కృష్ణయ్యా కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భరోసా ఇచ్చారు. అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు పోలీస్ కిష్టయ్య 15 వర్ధంతి సందర్భంగా ఆయన భార్య పద్మావతి కుమారుడు రాహుల్ను ఆదివారం ఎమ్మెల్సీ కవిత కలిశారు వారిని కలుసుకున్న సందర్భంలో ఎమ్మెల్సీ కవిత తీవ్ర భావోద్వేగానికి లోన య్యారు. ఈ సందర్భంగా వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు గతంలో తమ కుమార్తె ప్రియాంక వైద్య విద్య (మిగతా 2లో)

# "ఆవగాహనతోనే హెచ్ఐవి దూరం"

### - జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

**సూర్య కామారెడ్డి** 2లో




## రాష్ట్ర రైతు గోస.....

# రాష్ట్ర ప్రభుత్వానికి తగులుతుంది

### - బయట అమ్ముకున్న రైతులకు కూడా బోనస్ ఇవ్వాలి

### - ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి డిమాండ్



**సూర్య, నిజామాబాద్ బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వానికి రైతు గోస  తగులుతుందని, రైతులకు కెసిఆర్ అంటే అభిమానమున్నా రుణ మాఫీ కోసం కాంగ్రెస్ కు ఓట్లు వేసి గెలిపించారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం  బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా  ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రాఫ్ రోజురోజుకు దిగిపోతున్నదని అన్నారు. ఆడలేక మద్దెల మీద ఏడ్చినట్లు 6గ్యారంటీలు, 420 హామీలు ఎన్నికల సమయంలో ఇచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామని ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా పూర్తి స్థాయిలో చేయడం లేదని అన్నారు. హామీలు అమలు 40 శాతం చేసి 100 శాతం చేసినట్టు అబద్ధాలు చెప్పడం ముఖ్యమంత్రికి చెల్లిందని అన్నారు. మహబూబ్ నగర్ లో  రుణ మాఫీ (మిగతా 2లో)

# "ఆవగాహనతోనే హెచ్ఐవి దూరం"

## - జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

సూర్య కామారెడ్డి

వరల్డ్ ఎయిడ్స్ డే 2024 డిసెంబర్ 1న సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లా ఎయిడ్స్ నివారణ,నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఆదివారం ఉదయం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి తదనంతరం కలెక్టరేట్ లో గల కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే మనము ఈ వ్యాధిని దూరం చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఒకప్పుడు ఈ వ్యాధి అంటే చాలామంది భయపడే వారిని అలాగే ఆత్మహత్యలు కూడా చేసుకునే వారిని కానీ ప్రస్తుతం ఆధునిక చికిత్స ద్వారా హెచ్ఐవి సోకిన వారికి క్రమంగా మందులు వాడితే ఎటువంటి ఇబ్బంది లేకుండా అందరిలాగే



జీవించే అవకాశం ఉందన్నారు.కావున ప్రతి ఒక్క రూ అవగాహన కలిగి ఉంటే మనము రాబోయే రోజుల్లో హెచ్ఐవి నిర్మూలించే అవకాశం ఉంద ని తెలియజేశారు. వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భం గా జిల్లా ఎయిడ్స్ నివారణ మరి నియంత్రణ సంస్థ వివిధ కళాశాల మరియు పాఠశాలలో వ్యాసరచన పోటీలు, పోస్టర్లు తయారీ అలాగే రంగోలి పోటీల నిర్వహించి విజేతలకు బహు మతులు అందజేశారు. అలాగే హెచ్ఐవి నిర్మూలన కోసం పనిచేసే ఆరోగ్య సిబ్బందిని మరియు స్వచ్ఛంద సంస్థల సిబ్బందిని ప్రశంస పత్రాలతో తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాధిక,ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ డా ఫరీద ,ఏ ఆర్ టి నోడలు ఆఫీసర్ డాక్టర్ శరత్,ఏ ఆర్ టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహ,డిపిఓ పద్మజ, డి పిఎం సుధాకర్, జిల్లా ఎయిడ్స్ నివారణ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సిబ్బంది,(సేవసంగం ,YRG care , WORD, పాజిటివ్ నెట్ వర్క్,సాయి చారిటబుల్ ట్రస్ట్, హెల్పింగ్ హ్యాండ్స్ )మరియు వివిధ కళాశాల విద్యార్థులు ప్రిన్సిపల్స్ (ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ,సౌత్ క్యాంపస్ తెలంగాణ యూనివర్సిటీ , స్ఫూర్తి, ఇది కళాశాల, గంజి స్కూల్ , ప్రభుత్వ పాఠశాల దేవునిపల్లి )పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కౌలాస్ ప్రాజెక్టు దిగువన ఆరుతడి పంటలను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్,మాజీ మున్సిపల్ చైర్మన్

సూర్య ఎల్లారెడ్డి



జుక్కల్ నియోజకవర్గం లోని కౌలాస్ నాలా ప్రాజెక్టుని ఆదివారం ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు రజిత వెంకటరామిరెడ్డి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, సందర్శించారు. ఈ సందర్భంగా కౌలాస్ నాలా ప్రాజెక్టు కు దిగువన ఉన్న విట్టల్వాడి, సావర్గావ్ పలు గ్రామాలలోని ఆరుతడి పంటలు కందు లు, జొన్నలు, గోధుమలు ఆరుతడి పంటలను పరిశీలించారు. ఆయనతో పాటు దిశ డైరెక్టర్ దేశముఖ్ రాజు, మాజీ జెడ్పిటిసి సామెల్, సొసైటీ మాజీ చైర్మన్ బోండ్ల సాయిలు, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శకావతలి, పట్టణ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ గఫర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్, బిక్కనూర్ సంజీవరెడ్డి, అడవి లింగాల శ్రీనివాసరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## పోల్కంపేట్ వాగులో పడి యువకుడు మృతి

సూర్య, లింగంపేట్



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామానికి చెందిన బాసు అనిల్ 35 అనే యువకుడు పోల్కంపేట్ వాగులో పడి చనిపోయినట్లు లింగంపేట్ ఎస్సై సుధాకర్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి నవంబర్ 28 రాత్రి అందాజ 8 గంటలకు తన మోటార్ సైకిల్ పై ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదన్నారు. చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభించక పోయేసరికి కుటుంబ సభ్యులు లింగంపేట్ పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేశారన్నారు. డిసెంబర్ 01 ఆదివారం రోజు ఉదయం 8 గంటల సమయంలో కుటుంబ సభ్యులు బాస్ అనిల్ గురించి వెతుకుతుండగా పోల్కంపేట గ్రామ శివారులోని వాగులో పడి చనిపోయి తెలియాడుతూ కనబడినాడని పేర్కొన్నారు. మృతునికి భార్య భవాని ఇద్దరు పిల్లలు కలరన్నారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామన్నారు.

## నేషనల్ అవార్డుకు సాటాపూర్ మాజీ సర్పంచ్ ఎంపిక

సూర్య రెంజల్



మండలంలోని సాటాపూర్ గ్రామ తాజీ మాజీ సర్పంచ్ ఏఖర్ పాషా నేషనల్ అవార్డుకు ఎంపికైనట్లు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ తెలిపారు. ఆదివారం హైదరాబాదులోని బహు జన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... ఉత్తమ సర్పంచ్గా సటాపూర్ సర్పంచ్ ఎకర్ పాషా ఎన్నో సేవా కార్యక్రమాలను చేసిన వాటిని దృష్టిలో పెట్టుకుని బహుజనులకు మరింత ఆదర్శంగా ఉండేందుకై నేషనల్ అవార్డుకు ఎంపిక చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈనెల 15వ తేదీన ఢిల్లీలో నేషనల్ అవార్డును అందుకోవ డానికి ఆహ్వాన పత్రికను అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బహుజన సాహిత్య అకాడమీ సంస్థ నిర్వాకులు గౌతమ్, విష్ణు, గంధం రాజేష్ తదితరులు ఉన్నారు.

## దొంగతనం కేసులో ముగ్గురు రిమాండ్

సూర్య మోర్తాడ్

మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో వరి ధాన్యం సంచుల దొంగతనానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు మోర్తాడ్ ఎస్ ఐ విక్రమ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఈ విదంగా ఉన్నాయి. వరి దాన్యాన్ని అరబెట్టుకున్న స్థలం నుండి సంచులను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని మోర్తాడ్ పోలీస్ స్టేషన్ లో బాధితులు పిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అనుమానస్పదంగా వెళుతున్న వాహనాన్ని తనిఖీ చేయగా వడ్ల సంచులు కనబడ్డాయి. వడ్ల సంచులు ఎక్కడి నుండి తెస్తున్నారని అడగగా వాహనంలో ఉన్న వ్యక్తులు సరైన సమాధానం ఇవ్వలేరు. దింతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగ అసలు విషయం బయటపడింది. వరి ధాన్యం అరబెట్టుకునే స్థలం నుండి రాత్రి వేళలో ఎత్తుకొచ్చినట్లు ఒప్పుకోన్నా వారి పై కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు పంపినట్లు ఎస్ ఐ విక్రమ్ తెలిపారు. ఇందులో కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్ కు సంబదించి ఒక కేసు, ఎర్గట్ల పి ఎస్ కు సంబంధించి రెండు కేసులు, బాల్కొండ పి ఎస్ కు సంబందించి ఒక కేసు నమోదు చేసి వరి ధాన్యం సంచులను రికవరి చేసినట్లు ఎస్ ఐ స్పష్టం చేశారు.

## తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు పోలీసు కిష్టయ్యముదిరాజ్ 15వ వర్ధంతి

సూర్య కామారెడ్డి



తెలంగాణ రాష్ట్ర తొలి అమరుడు పోలీసు కృష్ణయ్య ముదిరాజ్ తన ప్రాణాలను సైతం తెలంగాణ రాష్ట్రానికి చేసిన పోలీస్ కిష్టయ్య తన ప్రాణాలు అర్పించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన వర్ధంతి ఘనంగా నిర్వహించారు.జోహార్ పోలీసు కిష్టయ్య ముదిరాజ్ ... 15 వ వర్ధంతి సందర్భంగా కామారెడ్డి నిజాంసాగర్ చౌరస్తా లో ఘనంగ నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమంలో తొలి అమరత్వాన్ని పొందిన పో లీస్ కిష్టయ్య ముదిరాజ్ విగ్రహాన్ని ప్రతీ జిల్లా కేంద్రంలో ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని కామారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. కిష్టయ్య స్మారకార్థం ట్యాంక్ బ్యాండ్ పై ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులు, కలిసి కట్టుగా అమరులై వీరుల ఆశయాల సాధన కోసం ప్రతీ జిల్లా కేంద్రంలో ముందుండి నడిపించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సాధన కోసమే ప్రాణాలర్పించిన ప్రజా వీరులను భవిష్యత్ తరాలకు,అందించటానికి నిరంతరం కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేశ్వర్ ముదిరాజ్ , డాక్టర్ అసోషియేషన్ అధ్యక్షులు %ణతీ% లింబాద్రి ముదిరాజ్, టీచర్స్ రాష్ట్ర జర్నలిస్టుల అధ్యక్షులు నీలకంఠం ముదిరాజ్ అసోసియేట్ అధ్యక్షులు బాలకృష్ణ ముదిరాజ్ ,పట్టణ అధ్యక్షులు బాలరాజు ముదిరాజ్, టీడీపీ నేత మహేష్ ముదిరాజ్ , రమేష్ ముదిరాజ్, సత్యం ముదిరాజ్ అల్లి మోహన్ ముదిరాజ్ సార్ నాగిరెడ్డిపేట నారాయణ ముదిరాజ్ వివిధ సంఘాల నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రైతు గోస రాష్ట్ర ప్రభుత్వానికి తగులుతుంది

(మొదటి పేజీ తరువాయి)

చేశామని, అబద్ధాలు 100 సార్లు చెబితే నిజం అవుతాధనుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో21లక్షల రైతులు ఉంటే 20వేల కోట్లు మాత్రమే రుణ మాఫీ చేశారని అన్నారు. రాష్ట్రంలో 51శాతం మాఫీ కావాల్సి ఉండగా మొత్తం రుణ మాఫీ చేశామని రైతు పండగ చేసుకోవడం హాస్యాస్పదంగా ప్రశాంత్ రెడ్డి అన్నారు.జిల్లాలో ఏగ్రామానికి అయినా వెళ్దాం అక్కడ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేశారంటే దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. కెసిఆర్ పదేళ్లలో చేసిన దానికంటే ఎక్కువ చేసామని చెబుతున్నారని, కాంగ్రెస్1781 కోట్లు రుణ మాఫీ చేస్తే, కెసిఆర్ ఉమ్మడి జిల్లాలో2511కోట్లు చేశారని అన్నారు.కాంగ్రెస్ నాయకులు కల్లబొల్లి మాటలు మాట్లాడడం ఆపేయాలని హితవు పలికారు. వరి12 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తె 5 లక్ష మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని అన్నారు. బోనస్ ఇవ్వాల్సి వస్తుందని కొనుగోలు కేంద్రాలు ఆలస్యం చేశారని, రైతులు బయట అమ్ముకున్న వారికి కూడా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కెసిఆర్11పంటలకు రైతు బంధు వేశారని,రేవంత్ రెడ్డి 15వేలు ఇస్తామని చెప్పి ఓట్లు దండుకుని రైతులను నట్టేట ముంచారన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పి చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ఇద్దరు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్లి రాజు మెడకు రుమాలు చుట్టి హత్య చేసి వెళ్లి వచ్చారు. దేవునిపల్లి ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. 24 గంటల్లో రాజు హత్య కేసులో అతని తండ్రితో పాటు మరొకరిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు వారి వద్ద నుంచి రెండు బైకులు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న సిఐ రామన్ తెలిపారు.

## పోలీస్ కిష్టయ్య కుటుంబానికి అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

విభ్యసించడానికి బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ఆర్థిక సాయం చేసిన విషయాన్ని గుర్తు చేసిన పద్మావతి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు ఇదే తరహాలో భవిష్యత్తులోనూ పార్టీ పోలీసు కిష్టయ్య కుటుంబానికి దన్నుగా ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారి కుటుంబాలను కేసీఆర్ అన్ని విధాలుగా ఆదుకున్నారని తెలిపారు అమరవీరుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిఎస్పిఎస్సి మాజీ సభ్యురాలు సుమిత్రా నంద్తానోభా తదితరులు ఉన్నారు.

## ఏడాది పాలనలో సమానంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు

### - డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

సూర్య, నిజామాబాద్ బ్యూరో



కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన సంవత్సర కాలంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రజలకు సమానంగా అందజేయడం జరిగిందని డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి వెల్లడించారు. ప్రభుత్వ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి పాలనను పక్కకు పెట్టి ప్రజాపాలనను ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. అందులో భాగంగానేకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలు అమలు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు ఇందిరమ్మ కమిటీలను నియమించడం జరిగిందని, ప్రజాపాలనలో ప్రజా దర్బార్, అభయహస్తం, ప్రజావాణి ఏర్పాటు చేసినట్టు తెలిపారు. టిజి పిఎస్ సి ప్రక్షాళన ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తున్నట్టు ఆయన వివరించారు. గల్ఫ్ కార్మికుల కొరకు ప్రజావాణి ఏర్పాటు చేసి గల్ఫ్ బాధితులను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని, విదేశీ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడం జరిగిందన్నారు. వాగ్దానం మేరకు నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి ప్రభుత్వం ఇప్పటికే 2వేల కోట్లు వడ్డీ రూపంలో చెల్లించడం జరిగిందన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీతెరిపించి ఉత్తర తెలంగాణలోని రైతులకు మేలు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నుడా డా చైర్మన్ కేశ వేణు, గ్రంథాలయ చైర్మన్ అంతారెడ్డి రాజారెడ్డి, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్ ,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, జిల్లా సేవదళ్ అధ్యక్షులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో ప్రత్యేకతలకు నిలువెత్తు సాక్షం రథ మండపం

సూర్య మోర్తాడ్



అక్కడే జంబి పూజలు, అక్కడే హరికథ కాలక్షేపాలు, అక్కడే ఆదివారం సంత ఇలా ఎన్నో ప్రత్యేకతలకు నిలువెత్తు సాక్ష్యంలా నిలబడింది రథమండపం. అత్యంత పురాథనమైన మహిమాన్వితమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా ఆనాటి గ్రామ శివార్లలో రథమండపం నిర్మించారు. ప్రస్తుతం గ్రామ విస్తీర్ణం పెరిగిన గ్రామం మధ్యలో రథ మండపం ఉంది. శ్రీదేవి భూదేవి లతో కలిసి ఉత్సవాలలో ఊరేగే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఈ రథ మండపం కు చేరుకోవడం సాంప్రదాయంగా వస్తుంది. ఆనాడు రచ్చబండలా గ్రామంలో వుండే రీతిలో రథ మండపం పూర్తి రాతితో నిర్మించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ సమయంలోనే ఈ మండపం నిర్మాణం జరిగినట్లు చెపుతుంటారు. వీటితో పాటు గ్రామంలో శివాలయం కూడా పూర్తిగా రాతి బండతోనే నిర్మించారు. ఇదిలాఉండగా ఈ మండపం దాదాపు ఆరు ఫీట్ల ఎత్తులో పీఠం ఏర్పాటు చేసి రాతి స్థంబాలతో మండపాన్ని సుందరంగా నిర్మాణం చేశారు. విద్యుత్ సౌకర్యాలు లేని సమయంలో నిర్మించిన ఈ రథ మండపం ముందు రెండు రాతి పిల్లర్లు స్వాగతం పలుకుతున్నట్టుగా వుంటాయి. స్వామి వారి బ్రహ్మోత్సవాలు దసరా నవరాత్రుల ఉత్సవాలలో దేవుడు పల్లకి సేవ ఇక్కడకు చేరుకుంటుంది. కాగడాలను ఆ రాతి పిల్లర్లపై వుంచి స్వామి అర్చన కార్యక్రమాలను అర్చకులు నిర్వహించడం సాంప్రదాయం. పాల్గుణ మాసంలో ఆలయంలో జరిగే నవార్నిక బ్రహ్మోత్సవాలలో స్వామి కళ్యాణం జరిగిన నాటి నుండి పల్లకి సేవ గ్రామంలో భక్తులకు దర్శనం ఇస్తుంది. స్వామి వారి డోలోత్సవం రోజున ఉబయ దేవేరులతో స్వామి పల్లకి సేవ ఈ రథ మండపానికి చేరుకుంటుంది. ప్రత్యేక అర్చనల అనంతరం ఆలయానికి చేరుకుంటుంది. మర్నాడు దోపుకథ అనే అద్భుతమైన కార్యక్రమం ఈ రథ మండపం వద్దే నిర్వహిస్తారు. హారికథ కాలక్షేపం కూడ అక్కడే జరుగుతుంది. విద్యుత్ దీపాలతో మండపాన్ని గ్రామకమిటి ఆధ్వర్యంలో అందంగా అలంకరణ చేస్తారు. జాతరలో భాగంగా రథోత్సవంలో రథం ఈ మండపం వద్దకు చేరుకొని ప్రదక్షిణ ఆకారంలో మండపం చుట్టు తిరుగుతుంది. అర్ధరాత్రి జరిగే ఈ అద్భుతమైన ఘట్టానికి ఈ రథ మండపం ప్రతి సంవత్సరం ప్రధాన వేదికల నిలిచింది. దసరా ఉత్సవాలలో కూడ విజయదశమి రోజున స్వామి వారి పల్లకి సేవ ఈ రథ మండపానికి చేరుకున్న తరువాతే దాని ముందే జంబి పూజ చేస్తారు. గ్రామస్తులు అందరు అక్కడికి చేరుకొని సంబరాలు జరుపుకుంటారు. ఆనాటి నుండి నేటి వరకు అదే మండపం వద్ద కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రస్తుతం దశాబ్ద కాలంగా జరుగుతున్న సంతకు ఈ మండపమే ప్రధాన ఆకర్షణ గా నిలుస్తుంది. గ్రామ చరిత్ర లో రథ మండపం అనేక అద్భుతాలతో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.

## డిఏలు పిఆర్సి పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేయాలి

సూర్య కామారెడ్డి




స్థానిక బాన్సువాడ (శిశుమందిర్ పాఠశాల) లోని తపస్ జిల్లా కార్య నిర్వాహక సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి తపస్ రాష్ట్ర అదనపు కార్యదర్శి రామ కృష్ణారెడ్డి మాట్లాడుతూతెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయంగా రావాల్సిన నాలుగు డిఏలు మరియు పిఆర్సి పెండింగ్లో ఉన్న బిల్లులను అన్ని ఆరు నెలలలో విడుదల చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి రావడం జరిగింది కానీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యలు అలాగేనే ఉన్నాయి. కావున తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు డిసెంబర్ 17 ,2024 నాడు హైదరాబాదులో మహాధర్నా పెద్ద ఎత్తున నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఉపాధ్యా యులకు రావాల్సిన న్యాయమేనా 4DA,PRC,పెండింగ్ బిల్లు ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ABRSM బాధ్యులు పాలేటి వెంకట్రావు తపస్ జిల్లా అధ్యక్షులు పులగం రాఘవరెడ్డి ప్రధాన కార్యదర్శి భునేకర్ సంతోష్, రాష్ట్ర బాధ్యులు రమేష్ కుమార్ మహిళా కార్యదర్శి ఉమాదేవి, రామకృష్ణ జిల్లా కోశాధికారి లక్ష్మీపతి, శోభన్ బాబు, రాజశేఖర్ ,ఆంజనేయులు , వేద్ ప్రకాష్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## ఆలయ కోడెలకు వరిగడ్డి వితరణ

సూర్య- బిక్కనూర్



మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశిగా పిలవబడే శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయ కోడెలకు ఆహారంగా వరిగడ్డిని, మండలంలోని లక్ష్మీదేవిని పల్లి గ్రామానికి చెందిన కెంపుల రమేష్, ఏనుగు తిరుమల్ రెడ్డిలు రెండు ట్రాక్టర్ల వరిగడ్డిని ఆదివారం ఆలయ కార్యని ర్వాహణ అధికారి పద్మ శ్రీధర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ రైతులు వరిగడ్డిని కాల్చకుండా ఆలయ కోడల దూడలకు వరిగడ్డి ని అందించాలని కోరారు

## సింహ గర్జన సభకు బయలుదేరిన మాలలు

సూర్య, లింగంపేట్



హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహ గర్జన భారీ బహిరంగ సభకు లింగంపేట్ మాలలు ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బయలుదేరారు.ఈ సందర్భంగా అంబ ేద్కర్ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్ల సురేందర్ మాట్లాడుతూ మాలల ఆత్మగౌరాన్ని,విద్య,ఉపాధి సామాజిక ఆర్థిక రంగాల్లో దక్కాల్సినటువంటి రిజర్వేషన్లను దెబ్బతీస్తే ఊరుకునేది లేదన్నారు. మాలలంతా సంఘటితమై రిజర్వేషన్లపై పోరాడుతామన్నారు.బహిరంగ సభ వెళ్ళినవారు అంబేద్కర్ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్ల సురేందర్,మాజీ ఎంపీపీ ముదాం సాయిలు,మాజీ వైస్ ఎంపీపీ సంగమేశ్వర్,లింగంపల్లి ఖుర్దు మాజీ సర్పంచ్ బండి రాజయ్య,లింగంపేట్ మాల నాయకులు సాయిబాబా,ముద్దాం రవి, ముదాంవిట్టల్,ముదాంస్వామి,బ్యాగారిఉషయ్య, నాగయ్య, సాయిలు, బాల రాజు, ఉన్నారు.

## వ్యాసరచన పోటీలు నిర్వహణ

సూర్య బీర్కూర్



ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా బీర్కూరు మండల కేంద్రానికి చెందిన విద్యార్థులకు వ్యాసరచన పోటీ లను నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో గెలిచిన విద్యార్థులను ఎంఈ ఓ వెంకన్న అభినందించి బహుమతులను అందజేశారు. మొదటి విజేతగా అఖిలేష్ యాదవ్ మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలకు, రెండవ బహుమతి అంజలి కస్తూర్బా పాఠశాలకు, మూడవ బహుమతి వైష్ణవి జిల్లా పరిషత్ హై స్కూల్ గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు ,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు యామ రాములు, పాఠశాల ఉపాధ్యాయ బృందం రాధాకృష్ణ ,క్యాకయ్య, మేకల గంగాధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గుర్జకుంట గ్రామాభివృద్ధి కమిటీ కార్యవర్గం ఎన్నిక

సూర్య- బిక్కనూర్



మండలంలోని గుర్జకుంట గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం రోజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా కుంట చంద్ర రెడ్డి. సభ్యులుగా బల్ల మల్లారెడ్డి, లోక రాఘవరెడ్డి, కందడి గంగారెడ్డి, యాస బాల్ రెడ్డి, పుట్ట ఎల్లేశం, గొల్ల రమేష్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని చెప్పారు

## ప్రముఖ రచయిత గపూర్ శిక్షక్ పాట వీడియో రూపంలో యూట్యూబ్‌లో విడుదల..

సూర్య రాజంపేట



ప్రసిద్ధ రచయిత గపూర్ శిక్షక్ తన సృజనాత్మకతను మరో స్థాయికి తీసుకువెళ్లి, తన రచనతో పాటుగా దానిని స్వయంగా పాడి వీడియో రూపంలో యూట్యూబ్‌లో విడుదల చేశారు. తనకు ఎంతో ప్రత్యేకమైన రాజంపేట మండలంలోని అరగొండ గ్రామంలో, అభిమానుల మధ్య ఈ వీడియోను విడుదల చేసి, వారికి ఎంతో ఆత్మీయంగా పరిచయం చేశారు.ఈ సందర్భంగా గపూర్ శిక్షక్ మాట్లాడుతూ, తన యూట్యూబ్ ఛానెల్ ప్రారంభం ద్వారా అభిమానులతో మరింత దగ్గరగా ఉండే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. "మా ఛానెల్‌ను అందరూ సబ్స్క్రైబ్ చేసుకోవాలని, మీ ఆదరణతో మంచి మంచి వీడియోలను రూపొందించి మీ ముందుకు తీసుకురావాలని ఆశిస్తున్నాను," అని తన రచనను, గానం చేసిన గీతాన్ని అభిమానులు ఎంతో అభినందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. "నన్ను ఆదరిస్తూ నా సృజనాత్మకతను మెచ్చిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు," అని గపూర్ శిక్షక్ తెలిపారు.తాజా విడుదలైన ఈ వీడియోతో పాటుగా, భవిష్యత్తులో మరిన్ని వినూత్నమైన సృజనాత్మక ప్రాజెక్ట్‌లతో ముందుకు వస్తానని పేర్కొన్నారు. తన గీతం అభిమానుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాలని గపూర్ ఆశాభావం వ్యక్తం చేశారు..

## సింహ గర్జనకు తరలిన జంగంపల్లి నాయకులు

సూర్య- బిక్కనూర్



మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన మాల సంఘం ప్రతినిధులు ఆదివారం సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన హలో మాల- చలో హైదరాబాద్ సింహ గర్జన కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ గుండా రాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రత్యేక వాహనాలలు హైదరాబాద్ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలల సంక్షేమానికి కృషి చేయాలని, లేనిచో మాలల సత్తా ప్రభుత్వాలకు చూపిస్తామని అన్నారు. హైదరాబాద్ తరలిన వారిలో గ్రామ మాల సభ్యులు ఉన్నారు

## ఘనంగా పోలీసు కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి వేడుకలు

సూర్య, లింగంపేట్



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణా లర్పించిన అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15 వర్ధంతిని లింగంపేట్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిం చారు.ఆదివారం లింగంపేట్ మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయం వద్ద ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి పూలమావేసి వర్ధంతిని జరుపుకున్నారు.ఈ సంద ర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు దాసరి సాయి కుమార్ మాట్లాడుతూ పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ తెలంగాణ రాష్ట్రం సాధన కోసం ప్రాణాలర్పించిన మలి ఉద్యమ తొలి అమరుడని కొనియాడారు. ఆయన విగ్రహాన్ని ప్రతి జిల్లా కేంద్రంలో ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కిష్టయ్య స్మారకార్థం ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ శబరి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దూరిశెట్టి అశోక్, మండల ముదిరాజ్ నాయకులు క్రాంతి కుమార్ అనిల్ కుమార్,సంగమేశ్వర్,శ్రీనివాస్, పర్వయ్య, సాయికు మార్,వెంకటి, బాలయ్య, సత్యం, సంగయ్య,సాయిలు పాల్గొన్నారు.

## గౌరీ సమేత ఓంకారేశ్వర మొక్కులను తీర్చుకున్న ఎంపీ సురేష్ శెట్కార్ ,ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

సూర్య కామారెడ్డి



శ్రీ గౌరీ సమేత ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో జహీరాబాద్ ఎంపీ గెలుపొంది తన మొక్కును తీర్చుకున్న సురేష్ షట్కార్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు సురేష్ షట్కార్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తాము అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస రావు. గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి.మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ. పండ్లరాజు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనే శ్రీనివాస్ గడుగుల శ్రీనివాస్. గూడెం శ్రీనివాస్ రెడ్డి. భీమ్ రెడ్డి. నౌసి నాయక్. సుతారి రమేష్. అనంతరెడ్డి. కారంగుల అశోక్ రెడ్డి. కౌన్సిలర్లు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జనకు తరలి వెళ్లిన నాయకులు

సూర్య రెంజల్



చలో హైదరాబాద్ మాలల సింహ గర్జనకు రెంజల్ మండలం నుండి మాల మహానాడు నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఆదివారం మండల కేంద్రంతోపాటు దూపల్లి, నీలా గ్రామాల నుండి మాల మహానాడు నాయకులు చలో హైదరాబాద్ సింహ గర్జనకు తరలి వెళ్లారు.మాలలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో డిసెంబర్ 1న చలో హైదరాబాద్ మాల సింహగర్జనను రాష్ట్ర కమిటీ తలపెట్టిన మాలలను ఐక్యం చేస్తూ హలో మాల -చలో హైదరా బాద్ లోని ప్రేరేడ్ గ్రౌండ్ కు సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రెంజల్ మండల మాల మహానాడు నాయకులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల వ్యాసరచన పోటీలు..

సూర్య రాజంపేట



రాజంపేట మండలంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలలో భాగంగా ఈరోజు కేజీబీవీ రాజంపేట లో విద్యార్థులచే వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు "తరుగని శక్తి వనరులు" అనే అంశాన్ని ఎంచుకుని, విద్యార్థులు తమ ఆలోచనలను సృజనాత్మకంగా వ్యక్తపరిచారు. ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థుల్లో శక్తి వనరుల ప్రాధాన్యతను అవగా హనపెంపొందించడమే. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల ఉత్సాహం, అభిరుచిప్రశంసనీయమైనవిగా కనిపించిం ది. విజయోత్సవాల అర్థం విద్యార్థుల్లో సృజనాత్మకతను, జ్ఞానాన్నిపెంపొం దించడమేనని నిర్వాహకులు తెలిపారు.

# మనువాద మాల ఎమ్మెల్యేలు, ఎంపి ఎమ్మెల్యేలు వివేక్, నాగరాజు దిష్టి బొమ్మ దగ్ధం

## - రాజకీయ ఉనికి కోసమే మాలల సింహ గర్జన - ముగ్గురిని కాంగ్రెస్ సస్పెండ్ చేయాలి
## - మాదిగ జేపీసీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాదిగ

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పేరుతో ఆదివారం హైదరాబాద్ లో జరిపి మాలల సింహ గర్జన కేవలం ముగ్గురు మాల మనువాదులు జి. వివేక్, కే ఆర్ నాగరాజు, ఎంపి మల్లు రవి రాజకీయ భవిష్యత్తు కోసమేనని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు బరికుంట శ్రీనివాస్ ఆరోపించారు. మాల, మాదిగ, మాదిగ ఉప కులాల మధ్య వైశ్యామ్యాలు రెచ్చగొడుతున్నారని శ్రీనివాస్ మాదిగ విమర్శించారు. 60ఏళ్లుగా మాలలు రాష్ట్రంలో అంబేద్కర్ సాధించిన 15శాతం రిజర్వేషన్లు ఏకపక్షంగా అనుభవిస్తూ దళితుల్లో ఉన్న మాదిగ, ఉప కులాలకు అందకుండా చేస్తున్నారని అన్నారు. గత 30ఏళు ుగా దళితుల్లో వర్గీకరణ జరగాలని అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్లు సమానంగా పంచుకోవాలని ఉద్యమం చేస్తుంటే కేవలం మాలల్లో ఉండే కొంతమంది మనువాదులు రిజర్వేషన్లు మొత్తం మేమే అనుభవిస్తామనే పద్ధతిలో సభలు సమావేశాలు పెడుతూ మాలలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. ముగ్గురు మనువాదులు ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని, 1965లోనే



కాంగ్రెస్ వర్గీకరణకు అనుకూలంగా లోకూర్ కమిషన్ వేసిందని వివరించారు. 1975లోనే పంజాబ్ లో వర్గీకరణ చేసింది కాంగ్రెస్ పార్టని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉషా మెహ్రా కమిషన్ వేసి అసెంబ్లీలో తీర్మానం చేసింది కాంగ్రెస్ పార్టని గుర్తు చేశారు. అలాగే దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కు వర్గీకరణ చేయాలని లేఖలు రాశారని తెలిపారు. అంతేకాకుండా రాహుల్ గాంధీ కూడా వర్గీకరణకు అనుకూలంగా ఢిల్లీలో మాదిగ జాతి వేదికలపై వచ్చి వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. 2023 అసెంబ్లీ, 2024 పార్లమెంట్ ఎలక్షన్ మేనిఫెస్టోలో వర్గీకరణ చేస్తామని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కర్గే చేవెళ్ల డిక్లరేషన్ లో ప్రకటించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిండు అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేసి మాదిగ, ఉప కులాలకు న్యాయం చేస్తామని ప్రకటించినట్టు తెలిపారు. అయినా ముగ్గురు మనువాదులు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ మాల మాదిగలు, ఉప కులాల మధ్యన చిచ్చు పెడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివేక్, నాగరాజు, మల్లు రవి లపై క్రమశిక్షణ చర్యలు తీసుకుని వీరిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అదేవిధంగా వర్గీకరణ చేసి మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా నాయకులు మల్లాని శివ. కొత్తపేట రమేష్. ప్రకాష్. అన్న బాహు సాటే సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధర్ గైక్వాడ్, జేఏసి జిల్లా నాయకురాలు బాయికాడి లత. సువర్ణ, సమత శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

# ఆస్తులు సంపాదించినట్లు రుజువు చేస్తే మండలానికి దారాదత్తం చేస్తా

## - మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్

**సూర్య బీర్కూర్ .**

ఇటీవల బీర్కూర్ లో జరిగిన మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారంలో పోచారం భాస్కర్ రెడ్డి మాట్లాడిన మాటలకు మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ సవాల్ విసిరారు.ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని అడ్డుపెట్టుకొని ఆస్తులు సంపాదించినట్లు రుజువు చేస్తే బీర్కూర్ మండలానికి దారాదత్తం చేస్తానని అన్నారు. ఆదివారం బీర్కూరు మండలం మల్లాపూర్ గ్రామంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. బీర్కూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సభలో డిసిసిబి మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తిప్పి కొట్టారు. బైంసాలో తనతో పాటు కుటుంబ సభ్యులకు కలిపి 39 ఎకరాలు మాత్రమే ఉన్నాయని, 70 ఎకరాల భూములున్నాయని నిరూపిస్తే దేనికైనా



సిద్ధమన్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు మాత్రమే మొరం, ఇసుక వాడామని, మొరం, ఇసుక మాఫియాలో అక్రమంగా సంపాదించినట్టు రుజువు చేయాలన్నారు. రూ. 4.18 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, బిల్లులు ఇప్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాం న్నారు. రూ. ఐదు కోట్లు అప్పులు ఉన్నాయని, అప్పుల వివరాలను పాత్రికేయుల ముందు ఉంచారు. రాజకీయాల్లో తాను ఏనాడు డబ్బు ఆశించలేదని, ప్రతి ఎన్నికల్లో పోచారం శ్రీనివాస్ రెడ్డి గెలుపునకు ఎంతో కృషి చేశాన న్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి తాను ఏనాడు ద్రోహం చేయలేదని వివరించారు. కలిసి ఉన్నప్పుడు రామునికి లక్ష్మణుడు తోడుగా సతీష్ ఉన్నారని పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎన్నోసార్లు సభల్లో అన్నారని గుర్తు చేశారు. ఏఎంసీ చైర్మన్ శ్యామల ఎన్నికకు ఏనాడు అడ్డుపడలేదని, ఎన్నో సేవలు చేశానని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పోచారం శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీలో ఉంటూ వెన్నంటే ఉన్నాను తప్ప ఏనాడు సంపాదన పై దృష్టి సారించలేదని అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచులు రాంబాబు, పుల్లెన్ బాబురావు, శ్రీనివాస్, మారుతి, నారాయణ, నర్రా సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల పథకాలన్నీ మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితలే

**సూర్య కామారెడ్డి**

కుటుంబం నుండి మొదలుకొని సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా శారీరకంగా మానసిక ంగా వివక్షకు గురవుతున్న వికలాంగుల వర్గాన్ని సకలాంగులతో సమానంగా అన్ని రంగాల్లో అవకాశాలు అందించాలనే సంకల్పంతో సామా జిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ నాయ కత్వంలో ఏర్పడిన వికలాంగుల హక్కుల పోరాట సమితి చేసిన పోరాట ఫలితాలే నేడు పాలకులు చెప్పుకుంటున్న ప్రభుత్వ పథకాలని తెలియజే స్తున్నాం.ప్రభుత్వం ఈ చేయూత పథకాలను ప్రచారాలకు వాడుకుంటూ అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నదని గుర్తు చేస్తున్నాం.పెంచిన పెన్షన్ లను సంవత్సరకాలంగా ఇవ్వకుండా వికలాం గులు, చేయూత పెన్షన్ దారులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తున్నదని వెంటనే బకాయి లతో పాటుగా పెంచిన పెన్షన్ లను ఇవ్వాలని



డిమాండ్ చేస్తున్నాం.బకాయిలతో పాటు పెంచిన పెన్షన్ లను సాధించడానికి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తెలంగాణ లో మరో పోరాటానికి వికలాంగులతో పాటు చేయూ త పెన్షన్ దారులను సిద్ధం చేస్తున్నామని తెలియ చేస్తున్నాం.ఆదివారం రోజున కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన వికలాంగుల ముఖ్యుల సమా వేశానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ నాయకురాలు సుజాత సూర్యవంశీ, ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ కామారెడ్డి జిల్లా పర్యవ క్షకులు మంథని సామ్యేల్ మాదిగ హాజరై మాట్లాడడం జరిగింది.ఇంకా ఈసమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సట్టిగారి లక్ష్మి మాదిగ, ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు కంతి పద్మారావు మాదిగ,బట్ట వెంకటరాము లుమాదిగ, యాదయ్య మాదిగ,రాజనర్సు మాదిగ, నర్సింహులు మాదిగ, లావణ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.అనంతరం వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది.జిల్లా అధ్యక్షులు: కోల బాలరాజు గౌడ్.అధికార ప్రతినిధి: సాయిలు ఉపాధ్యక్షులు: హుస్సేన్ప్రచార కార్యదర్శి: నరేందర్ కామారెడ్డి టౌన్ అధ్యక్షులు: నహీముద్దిన్కార్యవర్గ సభ్యులుగా..స్వామి సుజాత రాజయ్య రాజు నర్సుషేక్ ఫయాజ్.లను ఎన్నుకోవడం జరిగింది.

# మృతి చెందిన కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ శ్రీధర్ గౌడ్ కుటుంబానికి అన్ని రకాలుగా ఆదుకుంటాం..!

## - అంత్యక్రియల్లో పాడె ఎత్తుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని కళ్యాణి గ్రామ మాజీ ఎంపీటీసి, ఎమ్మెల్యే మదన్ మోహన్ ముఖ్య అనుచరుడు శ్రీధర్ గౌడ్ శనివారం హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో మరణించగా అయన వైద్యానికి అయిన మొత్తం ఖర్చులు ఎమ్మెల్యే మదన్మోహన్ చెల్లించి భౌతిక కయాన్ని కుటుంబ సభ్యులకు ఇప్పించారు. అది వారం కళ్యాణి గ్రామంలో మృతుడు శ్రీధర్ గౌడ్ అంత్యక్రియల్లో ఇలాంటి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్మోహన్ పాల్గొన్నరు .మృతి చెందిన శ్రీధర్ గౌడ్ భౌతిక కాయానికి పూలమాల వేసి కన్నీటి నివాళులర్పించారు. శ్రీధర్ గౌడ్ భౌతికాయం దగ్గర భావోద్వేగం కు గురి అయిన ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కన్నీరు పెట్టుకున్నారు. అనంతరం అంతక్రియలు పాల్గొని పాడే మోస్తూ ముందుకు నడిచారు ఆయన వెనుక కళ్యాణి ప్రజలు , అభిమానులు వేలాదిగా తరలి వచ్చి అంత్యక్రియలో పాల్గొన్నారు ఎమ్మెల్యే మదన్ శ్రీధర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధలో ఉన్న శ్రీధర్ గౌడ్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. చాలా సంవత్సరాలనుండి నుండి తనతో చాలా దగ్గరగా పని చేసాడని, మంచి నాయకున్ని కోల్పోయినందుకు చాలా బాధగా ఉందని ఎమ్మెల్యే బావోదవేగాన్నికి గురయ్యారు ఆయన వెంట కాంగ్రెస్, మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా పట్టణ అధ్యక్షుడు పాతకుల వినోద్ గౌడ్. మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసిలు గయాజుద్దీన్ ,సామెల్ ,జగ్గి జయరాజ్,మాజీ సర్పంచులు, తిమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రఘువీర్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐఎంఏ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

**సూర్య కామారెడ్డి**




ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహనపై బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఈ బైక్ ర్యాలీని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో 40 మంది వరకు డాక్టర్లు లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని నా ఆరోగ్యం నా హక్కు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ఎయిడ్స్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ అరవింద్ గౌడ్ మాట్లాడుతూ మన ఆరోగ్యం పై మనదే బాధ్యత అని, ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ఎయిడ్స్ పై అవగాహన పెంచుకొని దురా అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్యామ్ గోపాల్ రావు మాట్లాడుతూ ఎయిడ్స్ అవగాహన ర్యాలీని ఐఎంఏ, లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాగే ముందు ముందు మరిన్ని కార్యక్రమాలను చేసేందుకు ఐఎంఏ ముందుకు రావాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ బైక్ ర్యలి కామారెడ్డి మున్సిపల్ వద్ద ప్రారంభమై స్టేషన్ రోడ్, సిరిసిల్ల రోడ్, జిపిఎం రోడ్, పెద్ద బజార్, నిజాంసాగర్ చౌరస్తా, ఐ ఎం ఏ హాల్ వరకు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డాక్టర్లు డాక్టర్ వెంకట్, డాక్టర్ రమణ, డాక్టర్ వెంకటేశ్వర గౌడ్, డాక్టర్ పుట్ట మల్లికార్జున్, డాక్టర్ రవీందర్ రెడ్డి, 40 మంది వరకు డాక్టర్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఆదివారం మొరం తరలింపు

## - అడ్డుకున్న గ్రామస్తులు...

**సూర్య-నవీపేట్**



మండలంలోని నాగేపూర్ శివారు గుట్టల నుండి సెలవు రోజైన ఆదివారం మొరం తరలిస్తుండగా నాగేపూర్ గ్రామ యువ కులు అడ్డుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనుల కోసం అనుమతులు లేకుండా అక్రమంగా సెలవు రోజులలో తరలించడం పట్ల యువకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రెండు మొరం టిప్పర్లను అడ్డుకొని తహసిల్దార్ వెంకటరమణకు సమాచారం ఇచ్చారు. సమాచారం మేరకు రెవెన్యూ, పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లగా ప్రభుత్వ పనులకు తరలిస్తున్నామని సంబంధిత కాంట్రాక్టర్ సూచించడం, అధికార పార్టీ నేత కాంట్రాక్టర్ కావడంతో వెనుతిరగడం గమనార్హం...